ప్రజాశక్తి

ఆదివారం 31 మార్చి 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

మళ్లీ అవే వాగ్దానాలు - ముందుకు సాగని ప్రాజెక్టులు

గుంటూరు ఛానల్ (ఫైల్)

- పెండింగ్ పథకాలపై హామీలకే పరిమితం
- సీఎం నేరుగా హామీ ఇచ్చినా వీడని నత్తనడక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఐదేళ్ల క్రితం ఇచ్చిన హామీలనే రాజకీయ పార్టీలు ప్రస్తుత ఎన్నికల్లోనూ ప్రస్తావిస్తున్నారు. 2019లో ఇచ్చిన హామీలను మళ్లీ కొనసాగిస్తున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన వారు, ఇప్పుడు కొత్తగా పోటీ చేస్తున్న వారు ఉమ్మడి జిల్లాలో పూర్తికాని ప్రాజెక్టులను తాము గెలిస్తే పూర్తి చేస్తామంటున్నారు. ఆయా ప్రాంతాలల్లో ప్రజలకు గతంలో ఏ హామీలు ఇచ్చారో మళ్లీ వాటినే ప్రజలకు విన్నిస్తున్నారు. ఎన్నికల కోడ్ వచ్చిందని లేదంటే తమ ప్రాంతాల్లోని పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి ఉండేవారమని వైసిపి అభ్యర్థులు ప్రజలకు వివరిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా సాగునీరు, తాగునీటి పథకాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం కన్పిస్తోంది. ముంపు బారి నుంచి, నీటి ఎద్దడి నుంచి రైతులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం గత కొన్నేళ్లుగా పట్టించుకోవడం లేదు. ప్రచారం కోసం ఆర్భాటంగా భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసినా వీటిని సకాలంలో చేపట్టలేకపోయారు. నల్లమడ ఆధునీకీకరణ పనులపై ప్రత్తిపాడు నియోజకవర్గం అభ్యర్థులు ఎప్పటి మాదిరిగానే హామీలు ఇస్తున్నారు. గుంటూరు ఛానల్ పొడిగింపు, విస్తరణ పనులు గత ఐదేళ్లలో ఒక్క అంగుళంకూడా ముందుకు సాగలేదు. టిడిపి హయంలో ఇచ్చిన జీవోల స్థానంలో కొత్త.జీవో ఇచ్చినా నిధులు రాలేదు. పనులు ప్రారంభం కాలేదు. గతంలో చంద్రబాబు, తరువాత వైఎస్ జగన్ ప్రతిపక్ష నాయకుల హోదాలో, సిఎంగా పనిచేసినా ఇరువురి హయాంలో ఈ పనులు ప్రారంభం కాలేదు. నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో సాగునీటి ఎద్దడి నివారణకు ఉద్దేశించిన గోదావరి-పెన్నా అనుసంధానం చేసేందుకు ఐదు ఎత్తిపోతల పథకాల ద్వారా 2019 మే నెల చివరి కల్లా సాగునీటిని అందిస్తామని 2018 నవంబరు 26న నకరికల్లులో అప్పటి సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత ఆరునెలలు అధికారంలో ఉన్నా పనులు ముందుకు

2లో

మగబిడ్డ పుట్టలేదని భర్త దాష్టీకం

పిడుగురాళ్లలో భార్యను పుట్టింటికి పంపిన వైనం

భర్త ఇంటి ఎదుట కుటుంబసభ్యులతో బాధిత మహిళ ఆందోళన

భర్త ఇంటిముందు కుమార్తెలతో నిరసన తెలుపుతున్న సాజిద

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

మగపిల్లాడిని కనటం లేదని భార్యను వదిలేసి మరో పెళ్ళి చేసుకునేందుకు సిద్ధపడి భార్యను పుట్టింటికి పంపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భాదిత మహిళ సాజిద తెలిపిన వివరాల ప్రకారం పిడుగురాళ్ల పట్టణంలోని 25వ వార్డు వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న మసూద్‌కు అదే ప్రాంతంలోని సాజిదాకు 8 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ముగ్గురు ఆడ పిల్లలు పుట్టారని, మగపిల్లాడు లేకపోవడంతో భర్త మసూద్ తన వంశం ఆగిపోకుండా ఉండేందుకు మరో పెళ్ళికి సిద్ధపడ్డాడు. తనను రెండు నెలల క్రితం పుట్టింటికి తీసుకెళ్ళి వదిలి వచ్చాడని అప్పటి నుండి తనను ఇంటికి తీసుకెళ్ళకుండా మరో పెళ్ళి చేసుకునేందుకు సిద్ధపడుతున్నాడని తనకు న్యాయం చేయాలని అతని భార్య పోలీసులను, మత పెద్దలను ఆశ్రయించింది. గత నెల రోజులుగా పోరాడుతున్న ఎవ్వరూ తనకు న్యాయం చేయడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఉపయోగం లేకుండా పోయిందని మత పెద్దలకు చెప్పినపటికి తన భర్త వినటం లేదని తన భర్త కుటుంబ సభ్యులు మాటలు విని నన్ను వదిలేసి మరో పెళ్ళి చేసుకునేందుకు ప్రయత్నిస్తు న్నాడని వాపోయింది. ముగ్గురు ఆడపిల్లలతో అనేక ఇబ్బందులు పడుతున్నానని తెలియజేసింది. తనకు న్యాయం జరిగే వరకు తన భర్త ఇంటి ముందు ఆందోళన చేస్తానని తనకు న్యాయం జరగక పోతే తన పిల్లలతో సహా ఇంటి ముందు ఆత్మ హత్య చేసుకుంటానని సాజిదా ఆవేదన వ్యక్తం చేసింది.

8లో

ఊపందుకుంటున్న ఎన్నికల ప్రచారం

వీక్షణం

1 నుండి టెన్త్ మూల్యాంకనం

ప్రజాశక్తి-గుంటూరు

పరీక్షలు ముగియటంతో ఏప్రిల్ 1వ తేదీ నుండి 8వ తేదీ వరకూ పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనానికి జిల్లా విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో అనేక సంవత్సరాలుగా స్థానిక నగరంపాలెం లోని స్టాల్ గరల్స్ హైస్కూల్‌లో మూల్యాంకన కేంద్రం నిర్వహించే వారు. కానీ ఈసారి పెదకాకాని సమీపంలో, అమెరికన్ ఆంకాలజి హాస్పిటల్ వద్ద ఉన్న సెయింట్ జోసఫ్స్ హైస్కూల్లో మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడికి వచ్చే ఉపాధ్యాయుల కోసం విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు రెండున్నర లక్షల వరకూ పేపర్లు ఈసారి జిల్లాకు వచ్చే అవకాశం ఉంది. కొత్త జిల్లాల వారీగా మూల్యాంకన కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందు కోసం అసిస్టెంట్ ఎగ్జామినర్లు, చీఫ్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్లు అందరూ కలిపి సుమారు 1500 మంది ఉపాధ్యాయులకు విధులు కేటాయించారు. ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ మూల్యాంకనం కొనసాగుతుంది. ప్రతిరోజూ ఒక్కొక్క ఉపాధ్యాయుడు 40 పేపర్లు మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది.



మాట్లాడుతున్న పి మధు

బిజెపి, దాని మిత్రులను ఓడించండి : మధు

ప్రజాశక్తి-తాడేపల్లి

దేశంలో లక్షలాది కోట్లు ఎన్నికల బాండ్లు ద్వారా రాబట్టుకుని అవినీతి జలగగా ఉన్న బిజెపిని, దానికి మద్దతు ఇస్తున్న మిత్రులను ఓడించాలని మాజీ ఎంపి పి.మధు పిలుపు నిచ్చారు. శనివారం రాత్రి తాడేపల్లి బైపాస్ రోడ్డులోని అడ్వెంచర్‌లో జరిగిన తాడేపల్లి ప్రముఖులు పాల్గొన్న సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశానికి పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు డి.విజయ భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు. మధు మాట్లాడుతూ అవినీతిగా సంపాదించిన సొమ్ములో ఎమ్మెల్యే, ఎంపిలను కొనుగోలు చేసి రాజ్యాంగ వ్యవస్థను తన గుప్పెట్లో పెట్టుకుని దేశాన్ని సర్వనాశనం చేసిన బిజెపికి అధికారంలో ఉండే అర్హతలేదన్నారు. ఎన్నికల బాండ్ల విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ప్రజలకు న్యాయవ్యవస్థ మీద ఉన్న నమ్మకాన్ని నిలబెట్టిందని చెప్పారు. దేశంలో యుపి, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తమిళనాడు, హర్యానా తదితర రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో బిజెపికి గణనీయంగా స్థానాలు తగ్గనున్నాయన్నారు. ఇండియా ఫోరమ్ అభ్యర్థులు బిజెపితో ముఖాముఖి తలపడటమే ఇందుకు కారణమన్నారు. క్రేజివాల్‌ను అక్రమ అరెస్టు చేయడం సరికాదన్నారు. కార్పొరేట్ల కోసం బిజెపి పని చేస్తుంటే పేదల ప్రజల కోసం సిపిఎం పని చేస్తుందన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ కార్యకర్తలు ఈ 40 రోజులు కఠోర దీక్షతో పని చేసి ఈ ప్రాంతంలో

2లో

అమృతమూర్తికి అశ్రుతాంజలి

మరణం :17-03-2024

కీ॥శే॥ కోడూరు సాంబశివరావు గారు

4వ వార్డు సిపిఐ సీనియర్ నాయకులు, మంగళగిరి

మహోన్నతమైన వ్యక్తిత్వముతో, క్రమశిక్షణ, ఉన్నత విలువలతో కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయులు, మాకు మార్గదర్శి శ్రీ కోడూరు సాంబశివరావు గారి మరణం మాకు తీరనిలోటు...

వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ....

భార్య: కోడూరు రాజేశ్వరి (లేటు)

కుమారులు - కోడళ్ళు

కోడూరు శ్రీనివాసరావు - శివమాణిక్యమ్మ

కోడూరు శివాజీ - వెంకటేశ్వరమ్మ

కోడూరు లెనిన్ - రాధిక

కుమార్తె - అల్లుడు

చాదారాజుపల్లి ఝాన్సీ - నరసింహారావు

మనుమరాళ్ళు : విలాసరపు త్రివేణి-ఫణీంద్ర

మనుమళ్ళు, మనుమరాళ్ళు :

కోడూరు శిరీష, కోడూరు భానుచందర్

కోడూరు సరస్వతి, కోడూరు వెంకటసాయి

కోడూరు వేణుగోపాల్, కోడూరు వెంకట త్రివేణి

ముని మనుమళ్ళు : అన్విక, అద్విక్

మనుమరాలు : చాదారాజుపల్లి యమున-సుబ్బారావు

మునిమనుమడు : లీల వెంకటకృష్ణ

మనుమరాలు : కోరంపల్లి కృష్ణవేణి-హరికృష్ణ

మునిమనుమళ్ళు, మునమరాలు : అక్షయ, అభిరామ్

మనుమడు : చాదారాజుపల్లి రాజ్‌కుమార్

శ్రీ వాసుదేవా క్యాటరింగ్, మంగళగిరి

పెదకర్మ: ది. 31-03-2024 ఆదివారం ఉదయం మంగళగిరి, మైలార్‌నగర్‌లో గల మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

మళ్లీ అవే వాగ్ధానాలు - ముందుకు సాగని ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

సాగలేదు. 2019 మేలో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వంకూడా ఈ ప్రాజెక్టుకు వైఎస్సార్ పల్నాడు దుర్భిక్షనివారణపథకం అనిపేరు మార్చినా నిధులు ఇవ్వలేదు. పనులు చేపట్టేందుకు చొరవ చూపలేదు. మళ్లీ ఇదే హామీని టిడిపి అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. గోదావరి జలాలు సాగర్‌కు తెస్తామంటున్నారు. పల్నాడులోని పలు ప్రాంతాలకు తాగునీరు,సాగు నీరు అందించేందుకు రూపొందించిన వరికపూడిశల ఎత్తిపోతల పథకం చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. గతేడాది సిఎం జగన్‌కూడా మళ్లీ శంకుస్థాపన చేశారు. కానీ పనులు మొక్కుబడిగా ప్రారంభం అయ్యాయి. 2004 నుంచి ఐదుగురు సిఎంలు మారినా ఈ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగాఉన్నాయి. గతంలోఇచ్చిన హామీలనే వినుకొండ, మాచర్ల నియోజకవర్గ అభ్యర్థులు ఇప్పుడు మళ్లీ వల్లెవేస్తున్నారు. ప్రధానంగా బుగ్గవాగు రిజర్వాయరు ఆధునీకీకరణ పనులను చేపడతామని 2019లో టిడిపి నాయకులు ప్రకటించారు. తరువాత ఐదేళ్ల వైసిపి హయంలో పనులు జరగలేదు. పల్నాడులో రూ.2300 కోట్లతో వాటర్ గ్రిడ్ చేపడతామని 9 నియోజకవర్గాల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగాపరిష్కరిస్తామని టిడిపి,వైసిపినాయకుల హామీలు గతపదేళ్లుగా విన్పిస్తున్నా ఇంత వరకు ఈపనుల ఊసేలేదు. గుంటూరులో 2016 జనవరిలో రూ.930 కోట్లతో చేపట్టిన భూగర్భ డ్రైనేజి పనులు 50 శాతం మాత్రమేపూర్తయ్యాయి. కానీ 2019 వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత పనులు నిలిపివేశారు.2022 నవంబరు 11న సిఎం జగన్ గుంటూరు పర్యటనలో ఈపనులు త్వరలో పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.కానీ రెండేళ్లుగా అతీగతి లేదు. ఇప్పుడు నగరంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు తిరిగి భూగర్భ డ్రైనేజిపనులు పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నారు.

పవన్ పర్యటన వివరాలు వెల్లడిస్తున్న మనోహర్

3న తెనాలి రానున్న పవన్ కళ్యాణ్

బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మనోహర్

ప్రజాశక్తి తెనాలి

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఏప్రిల్ 3న తెనాలి రానున్నట్లు ఆ పార్టీ పిఎసి చైర్మన్, తెనాలి నియోజకవర్గ కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ చెప్పారు. సభావేదికకు మార్కెట్ కూడలిలోని అన్నాబత్తుని పురవేదిక ప్రాంతాన్ని శనివారం జనసేన టిడిపి, బిజెపి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు సహకరించాలని అ ప్రాంత వ్యాపారులను కోరారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ మూడున సాయంత్రం నాలుగు గంటలకు హెలికాప్టర్లో పవన్ కళ్యాణ్ తెనాలి వస్తారన్నారు. వారాహి వాహనంలో రోడ్ షో ద్వారా సభా వేదికకు చేరుకుంటారని, సాయంత్రం ఆరు గంటలకు బహిరంగ సభ జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా ప్రయోజనాలకు కట్టుబడి కూటమిగా ఏర్పడిన తర్వాత ఎన్నికల శంఖారావం లో భాగంగా పవన్ తెనాలి వస్తున్నట్లు చెప్పారు. సత్తెనపల్లి ప్రాంతంలో ఆత్మహత్యలకు పాల్పడిన 231 మంది రైతాంగ కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించి పవన్ తన సేవా భావాన్ని చాటుకున్నారని చెప్పారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి రాగానే రాజధాని అమరావతి ప్రాంతంలో చేయబోయే అభివద్ధి కార్యక్రమాలను పవన్ వివరించనున్నట్లు చెప్పారు. బహిరంగ సభకు రైతులు, మహిళలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు విశేషంగా తరలిరావాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు అన్నాబత్తుని జయలక్ష్మి, శ్రావణ్ కుమార్, ఎం యుగంధర్, హరిదాస్ గౌరీ శంకర్, జాకీర్ హుస్సేన్, ఎం. హరికష్ణ, పి మురళీకష్ణ, ఎన్ రాంబాబు పాల్గొన్నారు.

ధన్యజీవి మాలకొండారెడ్డి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి ప్రాంతంలో ప్రజల కోసం పని చేసిన ధన్యజీవి వెన్నపూస మాలకొండారెడ్డి అని ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు చెప్పారు. శనివారం రాత్రి సుందరయ్యనగర్ లీలా సుందరయ్య కళావేదికపై జరిగిన మాలకొండారెడ్డి వర్థంతి సభకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సుందరయ్య నగర్ ఏర్పడటానికి ఇక్కడ వేలాది ఇళ్లు నిర్మాణం కావడానికి మాలకొండారెడ్డి కృషి దాగి ఉందన్నారు. దేశ, రాష్ట్ర రాజకీయాలు సంకక్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టబడ్డాయన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతున్న తాడేపల్లిలో సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకకొన్ని శక్తులు మాలకొండారెడ్డి పొట్టన పెట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ, ముఠా మేస్త్రి బ్రహ్మయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు కొట్టె కరుణాకరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ వెంకట్రావు

ఈవిఎంలపై సమగ్ర అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు ఈవిఎంల వినియోగంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, అందుకు తగిన శిక్షణ అందిస్తున్నామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి తెలిపారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బందికి ఈవిఎంల నిర్వహణపై డెమో ఈవిఎంల ద్వారా అందిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ అండ్ ఆర్ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవిఎంలు, వివి ప్యాట్‌ల పని తీరుపై సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రధానంగా ఈవిఎంలు, వివి ప్యాట్లు కమిషనింగ్, పోల్ సమయంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారం చేసేలా సిద్ధమవ్వాలన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల రోజు ఈవిఎంలలో ఏ సమస్య ఎదురైనా తక్షణం పరిష్కారం చేసేలా శిక్షణ పొందాలని, జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు కూడా తగిన శిక్షణ తీసుకోవాలన్నారు. అలాగే ఎన్నికల విధులు కేటాయించబడిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈవిఎంల పనితీరుతో పాటుగా ఎన్నికల నిర్వహణలో అవసరమయ్యే పిఓ డైరీ, 17సి, వివిధ రకాల ఫారాల గూర్చి సమగ్రంగా తెలుసుకొని ఉండాలని పేర్కొన్నారు.శిక్షణలో ఏఆర్ఓలు సునీల్, భీమరాజు, సెక్టోరల్ అధికారి శ్రీధర్, మేనేజర్ ఎస్ఎన్.ప్రసాద్, సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు



ఈవిఎంలు పరిశీలిస్తున్న కమిషనర్

బిజెపి, దాని మిత్రులను ఓడించండి : మధు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యుదయ శక్తుల మద్దతు కూడగట్టాలన్నారు. విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర కన్వీనర్ పి.మురళీకృష్ణ మాట్లాడుతూ తాడేపల్లి మంగళగిరి ప్రాంతాల్లో బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో బాలల కోసం మరిన్ని కార్యక్రమాలకు రూపకల్పన చేస్తామన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ ఇండియా ఫోరమ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో యార్లగడ్డ సుబ్బారావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ డాక్టర్ల దినోత్సవం

డాక్టర్ శారదకు ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

శారదా సర్వీస్ సొసైటీ సంస్థ ద్వారా రోగులకు అనేక సేవలు అందిస్తూ, కరోనా లాంటి ఆపత్కాల సమయంలో నేనున్నానంటూ ధైర్యంగా ఇంటి వద్దకే వెళ్లి వైద్యాన్ని అందించిన డాక్టర్ డి శారద సేవలు ప్రశంసనీయమని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె విజయలక్ష్మి అన్నారు. స్థానిక వహాబ్ రోడ్డు లోని శారద సర్వీస్ సొసైటీలో శనివారం జాతీయ డాక్టర్ల దినోత్సవం నిర్వహించారు. పెన్నీ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజా అధ్యక్షత వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి విజయలక్ష్మి మాట్లాడుతూ నేటి సమాజంలో నిస్వార్థంగా సేవలు అందించాల్సిన ఆవశ్యకత వైద్యులపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు. డాక్టర్ శారద ఉచితంగా రోగులకు చేస్తున్న సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. గుండెపోటు వచ్చిన రోగులు కోసం ఆమె నెలకొల్పిన ధర్మ ప్రాజెక్టు ప్రాణధానం కల్పిస్తుందని కొనియాడారు. గుండె నొప్పితో బాధపడుతున్న వారికి గోల్డెన్ అవర్ లో రోగుల ఇంటికి వెళ్లి అక్కడే ఉచిత ఐసియు ఏర్పాటు చేసి ప్రాణాలు నిలబెడుతున్న ప్రయత్నం గేమ్ చేంజర్ అవుతుందని ఆమె పేర్కొన్నారు. వ్యాది తీవ్రత గుర్తించి ఇంటి వద్దే అత్యవసర సేవలదించడం డాక్టర్ల వత్తికే వన్నె తెచ్చిందని ఆమె అన్నారు. తెనాలి పట్టణంలో సుమారు 3600 మంది మహిళలకు ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధికి గురైనట్లు ముందస్తుగా గమనించడంపట్ల ఆమెకు డాక్టర్ వత్తిపై ఉన్న నైపుణ్యాణ్ణి కనబరుస్తుందన్నారు. క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి గుర్తించిన 24 మంది రోగులు ప్రస్తుతం ప్రాణహాని నుండి బయటపడే అవకాశం ఉందన్నారు. డాక్టర్ శారదా మాట్లాడుతూ వైద్యురాలిగా తాను సమాజసేవకు పునరంకితం అన్నారు. వైద్య వత్తి ద్వారా, ప్రజా శ్రేయస్సుకు ఆమె స్థాపించిన సంస్థ ద్వారా నిర్వహిస్తున్న కార్యాకలాపాలు సంతోషం కలిగిస్తున్నాయని అన్నారు. తనవలన నిలిచిన ప్రతిప్రాణం తనకెంతో విలువైనదని తెలిపారు. కార్యక్రమంలో దేవిరెడ్డి శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నిషియన్ నల్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

శారదను సత్కరిస్తున్న గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి

చంద్రబాబు చిన్నచూపు చూస్తే ఊరుకోం

మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

రాయలసీమ ప్రజాగళంలో సభలో చంద్రబాబు, టిప్పర్ డ్రైవర్‌కి జగన్ ఎమ్మెల్యే సీటు ఇచ్చారని అవహేళనగా మాట్లాడిన తీరు, చంద్రబాబుకి పేద మాదిగల పట్ల తనకున్న చులకన భావాన్ని యావత్తు దళిత సమాజం తీవ్రంగా ఖండిస్తుందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యావంతుడైన మాదిగ కులానికి చెందిన వీరాంజనేయులు పొట్టకూటికోసం డ్రైవరు వృత్తి చేయడం నేరమా? పేదవిద్యావంతులు, డ్రైవర్‌లు చట్టసభల్లోకి వెళ్ళకూడదా అని చంద్రబాబుని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు, పెద్ద మాదిగనౌతానని, మోసం చేసిన తీరు,యస్సీలలో ఎవరైనా పుడతారా అని,బీసీల తోకలు కత్తిరిస్తాఅని అన్నందుకు ఏవిధంగా, మాదిగ లు దళితులు, బీసీలు బుద్దిచెప్పింది మర్చిపోక ముందే మరోసారి చంద్రబాబు తన మనసులో పేదలు అణగారిన కులాల పట్ల అయనకు ఉన్న స్వభావం అర్ధం అవుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పేదలను అందులో మాదిగలను గుర్తించి, డ్రైవర్ అయిన వీరాంజనేయులు మాదిగని శింగనమల అసెంబ్లీ అభ్యర్థిగా అలాగే ఉపాధి హామీ కూలి అయిన ఈరలక్కప్పమాదిగని మడకశిర అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటిస్తే తట్టుకోలేక చంద్రబాబు అక్కసును వెళ్లగక్కారని అన్నారు. పేదలను గుర్తించి సీట్లు ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి ని విమర్శించడం బాధాకరమని, టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయలు మాదిగను అవమానించిన చంద్రబాబు తీరుపై మందకష్ణ నోరు విప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీకి ఎమ్మార్పీఎస్ మద్దతు ఉపసంహరించుకోవాలని మందకృష్ణకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

14వ వార్డులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి :టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గెలుపును కాంక్షిస్తూ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం 14వ వార్డు లో టిడిపి, జనసేన, నాయకులు ఇంటింటికి సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ మంగళగిరిలో నారా లోకేష్ ను గెలిపించుకుంటే ఇళ్ల పట్టాలు లేని వారికి ఇళ్ల పట్టాలు, రైల్వే స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు శాశ్వత పరిష్కారం చూపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు మేకా పుల్లారెడ్డి, బూదాల రవికుమార్, మొండితోక కళ్యాణి, తాడిబోయిన భాస్కర్, సామ్రాజ్యం ,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా జరిగేలా అధికారులు విధులు నిర్వర్తించాలని ఎన్నికల అధికారి (ఆర్వో)గంగరాజు కోరారు.మండల కేంద్రమైన తుళ్లూరులోని సాయిబాబా కళ్యాణ మండపంలో శనివారం వివిధ శాఖల అధికారులు,సిబ్బందితో సమావేశమయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధ నలను ఖచ్చితంగా పాటించాలని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళి గురించి వివరించారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ ఇందుర్తి నరసింహారావు మాట్లాడుతూ, టిడ్కో గృహాల పై ఉన్న రంగులను తొలగించాలని ఎన్నికల అధికారిని కోరారు. దీనిపై ఆర్వో స్పందిస్తూ,భారీ భవనాలపై రంగులను తొలగించడం సాధ్యం కాదని,ఈ విషయమై జిల్లా స్థాయిలో కలెక్టరు సమక్షంలో చర్చించడం జరిగిందని చెప్పారు. వెంకటపాలెంకు చెందిన అన్నూరి జక్రయ్య మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ఒక వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయన్న విషయం ఆర్వో దృష్టికి తీసుకు వచ్చారు.తగు చర్యలు తీసుకుంటామని,అలాంటి ఓట్లను తొలగిస్తామని చెప్పారు.కార్యక్రమంలో డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ ,తహశీల్దార్ సుధీర్,ఎంపీడీవో పాల్గొన్నారు.

దేవస్థాన భూమి ఆక్రమణ.. ఖాళీ చేయించిన అధికారులు

ప్రజాశక్తి-నకరికల్లు

స్థానిక భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం భూమి ఐదున్నర సెంట్లును గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్ర మించుకొని ఇంటి నిర్మాణం చేపట్టి దానిలో నివసిస్తున్నాడు. కొంతకాలంగా ఆ భూమిని ఖాళీ చేసి ఆలయానికి అప్ప గించాలని ఆ వ్యక్తిని ఆలయ ధర్మకర్త నకరికంటి కాశీ విశ్వనాథ శర్మ కోరుతున్నప్పటికీ పట్టించుకోలేదు. దీంతో, ఆలయ ధర్మకర్త కోర్టును ఆశ్రయించారు. పెదకాకాని ఎండోమెంట్ ట్రైబ్యునల్ ఉత్తర్వుల మేరకు దేవాదాయ, రెవెన్యూ, పోలీస్ శాఖ సమక్షంలో భూమిని ఆక్రమించుకున్న వారిని ఖాళీ చేయించి, పంచనామా నిర్వహించి ఆలయ ధర్మకర్త కాశీ విశ్వ నాథశర్మకు ఆ భూమిని అందజేశారు. కార్యక్రమంలో దేవా దాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, తహ శీల్దార్ లక్ష్మీనారాయణ, ఎస్సై పైడి. రాంబాబు, ఈవో వెంకయ్య, వీఆర్వో గౌరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో లావు శ్రీకృష్ణదేవరాయులు, చదలవాడ అరవింద బాబు

షేక్ దాదాసాహెబ్ ట్రస్ట్ ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - నరసరావుపేట

రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లింలకు షేక్ దాదాసాహెబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక పనసతోటలో నరసరావు పేట మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్, ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ షేక్ మీరావలి ఇంటి వద్ద ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యమానికి నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయులు, నరసరావుపేట టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవింద బాబు, కడియాల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మొహిద్దీన్ మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా షేక్ దాదాసాహెబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ దాదాసాహెబ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

3న ఇఫ్తార్ విందును జయప్రదం చేయండి : మంత్రి అంబటి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

ఏప్రిల్ 3 న సత్తెనపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందును జయప్రదం చేయాలని మంత్రి అంబటి రాంబాబు అన్నారు .శనివారం ఆయన స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో ముస్లిమ్ సంఘాల నేతలు, ప్రజాప్రతినిధుల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పట్టణంలోని ఈద్గా వద్ద నిర్వ హించనున్న ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై నాయకులతో చర్చించారు. నాయకులు అందరు సమిష్టిగా కృషి చేసి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

ఇఫ్తార్‌విందును జయప్రదం చేయాలని అన్నారు. సమావేశంలో సహారా, మౌలాలి పాల్గొన్నారు .

ఉద్యోగ విరమణ చేసిన ఎస్ఐలకు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలీసు శాఖలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐలు శ్రీనివాసరావు, సాంబశివరావుకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉద్యోగ విరమణ వీడ్కోలు సభ జరిగింది. జిల్లా ఎస్పి తుషార్ దూడి, అధికారులు వీరిని ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందజేశారు. తాడేపల్లి ఎస్ఐ శ్రీనివాసరావు, ఎఆర్‌విభాగంలో పనిచేస్తున్న పి.సాంబశివరావులు విధినిర్వహణలో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. అదనపు ఎస్పి హనుమంతు, శ్రీనివాసరావు, శ్రీహరిరెడ్డి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

రేపు కమ్మ జన సేవా సమితి భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కమ్మజనసేవా సమితి ఆధ్వర్యంలో పేదల విద్యార్థుల కోసం ఎక్కువ మంది అవకాశం కల్పిం చేందుకు రూ.50కోట్లతో బహుళ అంతస్తుల వసతి గృహనిర్మాణం స్థానిక అడవితక్కెళ్లపాడు నిర్మిస్తున్నట్లు సమితి అధ్యక్షులు సామినేని కోటేశ్వరరావు తెలిపారు. బృందావన్ గార్డెన్స్‌లోని కమ్మ విద్యార్థినీల వసతి గృహంలో శనివారం ఆయన మీడియాతో మాట్లా డుతూ నూతక్కి రామకృష్ణ ప్రసాద్, సీతామహలక్ష్మీల సహకారంతో ఈభవన సముదాయంకు ఏప్రిల్ 1న శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. 2వేల మంది విద్యార్థినీల వసతి కోసం ఈ భవనంనిర్మిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బృందావన్‌గార్డెన్స్‌లోని వసతి గృహంలో కేవలం 1400 మంది కి వసతికి అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థినీలకు వసతిని మరింతపెంచేం దుకు నూతన భవనం నిర్మిస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో కార్యదర్శి చుక్కపల్లిరమేష్, వడ్లమూడి నాగేంద్ర, గుంటుపల్లి కోటేశ్వరరావు, కన్నెగంటి బుచ్చయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

తుమ్మరకోటలో తెలంగాణ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని తుమ్మరకోటలో భారీగా తెలంగాణ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు గురజాల ఎన్ఫోర్స్మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎన్ వెంకట్ రమణ డిటిఎస్ ఎస్సై షరీఫ్ తెలి పారు. శనివారం రెంటచింతలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా నదికి సమీపంలో ఉన్న తుమ్మరకోటకి భారీగా మద్యం సరఫరా అయినట్లు సమాచారం రావడంతో ఈ దాడులు నిర్వహించినట్లు చెప్పారు. 180 ఎంఎల్ పరిమాణం 50 బాటిళ్లు 90 ఎంఎల్ పరిమాణం గల 25 బాటిళ్లను వ్ధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుడైన వేమ వెంకట సైదేశ్వరరావును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించారు

చిలకలూరిపేటలో సాయుధ బలగాల కవాతు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియత వాతావరణంలో నిర్వహించేలా చర్య లు తీసుకుంటున్నట్లు ఎన్నికల రిట ర్నింగ్ అధికారి బి. నారద ముని తెలి పారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో సాయుధ బలగాలు కవా తు నిర్వ హించారు. కవాతులో పా ల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు ఎటు ంటి ప్రలోభాలకు లొంగకుండా, భయ భ్రాంతులకులోను కా కుండా ఉండటానికి కవాతు నిర్వహించి నట్లు తెలిపారు. నరసరావుపేట డీఎస్పీ వర్మ మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో ఇప్పటికే సమస్యా త్మక పోలింగ్ స్టేషన్లలో గుర్తించి తగు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు ఆయ పోలింగ్ బూత్‌ల పరిధిలో గత ఎన్నికల్లో హింసాత్మక చర్య లకు పాడి న వారిని గుర్తించి బైండోవర్ చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు ప్రశాంతమైన వాతావరణంతో, ధైర్యంగా ఓటు వేసే పరిస్థితి కల్పిస్తున్నట్లు వివరించారు కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పి, జగదీష్ అర్బన్ సిఐ రమేష్ ఎస్సైలు పుల్లారావు సుమన్, పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-నూజెండ్ల

మండలం లోని మారెళ్ళవారిపాలెంలో యక్కంటి వెంకటేశ్వర రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 150 బస్తాల రేషన్ బియ్యం ను శుక్రవారం స్వాధీనం చేసుకున్నట్లు సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు

'వికలాంగులు-ఓటు హక్కు'పై సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రానున్న సార్వత్రిక ఎన్నికలలో వికలాంగులు స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలలో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకునేలా జిల్లాలో అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి- జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. శనివారం స్థానిక నరసరావుపేట కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో దివ్యాంగులు ఓటు హక్కు పై సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంపులు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. అవసరమైన చోట దివ్యాంగులకు వీల్ చైర్లను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ డేస్క్, బ్రెయిలీ బ్యాలెట్ షీట్, ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటుతో పాటు సహాయకుడిని ఉంచేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం పాల్గొన్నారు.

వికలాంగుల కమిటీ సమావేశం

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వపరంగా తీసు కోవాల్సిన చర్యలపై సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ శనివారం నియోజకవర్గ స్థాయి వికలాంగుల కమిటీ సమావేశం నిర్వహించారు. పోలింగ్ బూత్ల వద్ద వికలాంగుల కోసం కల్పించాల్సిన సౌకర్యాలు, ఎన్నికల కమిటీ మార్గదర్శకాల మేరకు ఇంటి నుంచి ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన వికలాంగులకు, వారిలో ఓటింగ్ శాతాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. సమా వేశంలో తహశీల్దార్ ఎస్.శ్రీనివాసరెడ్డి, విక లాం గుల సంక్షేమ సంఘం, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

చిన్నారులపై లైంగిక వేధింపులు నిరోధించాలి

ప్రజాశక్తి-గుంటూరులీగల్

జిల్లా కోర్టు ఆవరణలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై .వి.ఎస్.బి.జి .పార్ధసారధి మాట్లాడుతూ పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు. శాశ్వత లోక్‌అదాలత్ జడ్జి పి.వి.రాంబాబు మాట్లాడుతూ బాధిత మహిళలు,మైనర్లు, చిన్నారుల పట్ల న్యాయవాదులు సానుభూతితో వ్యవహరించా లన్నారు. సిఐడి ఎస్‌పి కె.వి.జి.సరిత మాట్లాడుతూ పిల్లల పై లైంగిక వేధింపుల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్య

తగా స్పందించాలన్నారు. సామాజిక మాధ్యమాల దుర్వి నియోగంను వల్ల పిల్లలపై జరిగే శారీరక, మానసిక దాడుల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. వివిధ సైబర్ క్రైమ్ సెంటర్స్ ద్వారా వారి ఐ.పి అడ్రస్ ద్వారా ఇటువంటి ఆన్లైన్ నేరాలకు పల్పదేవారికి గుర్తిం చడం లోనూ, కంప్లయింట్ రిజిస్టర్ చేసి వారి మీద తగు చర్యలు తెసు కోవడంలోనూ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. లీలావతి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మధుసూధన్ తదితరులు ప్రసంగించారు.

దావా సమన్లు

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: TENALI

O.S. No. 687 / 2023

Between:
Vintha Sivanagabhushana Reddy ...Plaintiff
and
Dasari Narasimha Rao & Others ...Defendants

To,

D-1: Dasari Narasimha Rao, S/o.Late Koteswara Rao, aged about 61 years, Hindu, Head Master, M.P.P School, B.C. Colony, R/o.Bodleru(V), Krosuru(Md), Palnadu District.

D-2: Dasari Venkata Krishna Kanth,S/o.Narasimha Rao, aged about 41years,Hindu, Private Employee, R/o. Opp. Sai Palace, Postal Nagar, Near Old Post Office, Bapatla Town, Bapatla Dist.

పైనెంబరు దావాలో 1&2వ ప్రతివాదులు అయిన మీకు సమన్లు నిమిత్తం పేపరుపబ్లికేషన్ ద్వారా తెలియజేయమని కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు **ది.12-04-2024**న **ఉ॥గం॥10-30ని॥**లకు పైకోర్టు వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది : 12-04-2024.

పరిశా రవీంద్రబాబు, కరేటి శ్రీనివాసరావు, చిట్టా శారద, అడ్వకేట్స్
తెనాలి. సెల్: 9848356442

గౌరవ డాక్టరేట్లను అందుకుంటున్న సురేష్‌బాబు

సురేష్‌బాబుకు ఒకేసారి రెండు గౌరవ డాక్టరేట్లు

ప్రజాశక్తి-యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడుకి చెందిన ముత్తవరపు సురేష్‌బాబుకు డబల్ డాక్టరేట్ పట్టా వరించింది. కళా, సాంస్కృతిక, సామాజిక సేవ విభాగం, ఆధునిక వ్యవసాయ పద్ధతుల నిర్వహణ కేటగిరీలోనూ రెండు గౌరవ డాక్టరేట్‌లు లభించాయి. అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. పాండిచ్చేరిలోని కంబాన్ కళైయరంగం ఆడిటోరియంలో శనివారం ఉదయం సదరు యూనివర్శిటి ఆధ్వర్యంలో 2024 గౌరవ డాక్టరేట్‌లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు, పాండిచ్చేరి జీహెచ్‌పీయూ జేసీ డాక్టర్ కే వేలార్‌మథి, పాండీచ్చేరి విశ్రాంత ఎస్పీ డాక్టర్ ఎన్ రామచంద్రన్, పాండీచ్చేరి జీహెచ్‌పీయూ కోల్‌కత రీజీయన్ జేడీ సుభాషిష్ సాహా, యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ కె వెంకటేషన్, తమిళనాడు ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సంపత్‌కుమార్ చేతుల మీదుగా ఒకేసారి రెండు గౌరవ డాక్టరేట్ పట్టాలను సురేష్‌బాబు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు సురేష్‌బాబును అభినందించారు.

సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్

ప్రజాశక్తి-రెంటచింతల

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రశాంత వాతావరణ ఏర్పడడానికి సహకరించాలని ఎస్పై కెవి నారాయణరెడ్డి కోరారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలు రెంటచింతల, రెంటాల, మంచికల్లు, మెట్టుగుడిపాడు తదితర గ్రామాల్లో సివిల్ పోలీసులు సిఐఎస్ఎఫ్ కలిసి వీధుల్లో కవాతు నిర్వహించారు.

పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న డిఇ శ్రీనివాసరావు

నరసరావుపేటలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. శనివారం పట్టణంలోని పలు వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను మున్సిపల్ డిఇ పర్యవేక్షించారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా మున్సిపల్ డిప్యూటీ ఇంజనీరు ఓలేటి శ్రీనివాసరావు 24 వ వార్డు ప్రశాంతినగర్, 25వ వార్డు పెద్ద చెరువు 9 వ లైన్ లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రశాంతి నగర్ లో ఉన్న పెద్ద డ్రైన్ ను జెసిబి ద్వారా పూడిక తీయించి, ట్రాక్టర్ల ద్వారా బయటకు తరలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నరసరావుపేటలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి నరసింహారావు, సూపర్‌వైజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

- నీరు,రాగి జావ వంటి ద్రవ పదార్థాలు ఎక్కువుగా తీసుకోవాలి
- ఉదయం 11 గంటలకు పనులు ముగించుకోవాలి
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వేసవిలో అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి సూచించారు. శనివారం ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువుగా ఉన్న నేపథ్యంలో ఎండకు తిరిగే ప్రజలు ప్రధానంగా వృద్ధులు ,పెద్దలు వడదెబ్బ తగిలి మూర్చ పోవడం, కోమాలోకి వెళ్లడం, తలనొప్పి, వికారం, వాంతులు లాంటి లక్షణాలు కని పిస్తాయన్నారు. పిల్లలలో ఆకలి మందగించడం, అలసట, చిరాకు, మూత్ర విసర్జన తగ్గడం, గుంతలు పడిన కళ్ళు, మతి స్థిమితం కోల్పోవడం, ఏదైనా భాగం నుండి రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలని, ఆ వ్యక్తికి వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలన్నారు. ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరిపడా నీరు తాగాలని, బయటికి వెళ్లేటప్పుడు తాగునీరు వెంట తీసుకెళ్లాలన్నారు. వ్యవసాయ కూలీలు, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లేవారు తాగునీరు వెంట తీసుకెళ్లాలన్నారు. బయటికి వెళ్లినప్పుడు తెల్లని రంగు కాటన్ దుస్తులు ధరించాలని, తలకు ఎండ తగలకుండా, ముక్కు చెవులకు గాలి తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనులకు వెళ్లేవారు ఉదయం 11 గంటలకు ముగించుకోవాలని, మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండలో పనులు చేయకూడదని, ఆటలు ఆడ కూడదని చెప్పారు. మద్యం ఇతర మత్తు పానీయాలకు, టీ, కాఫీకి దూరంగా ఉండాలన్నారు. ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురైనా, వడదెబ్బకు గురైనా వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యలను సంప్రదించాలని సూచించారు.

మాచర్లలో ఓటర్ల చైతన్య రథంతో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు

ఓటు హక్కుని వినియోగించుకోండి

ప్రజాశక్తి-మాచర్ల

ఓటు హక్కు వినియోగంపైనే ప్రజా స్వామ్య పరిరక్షణ కొనసాగుతుందని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్, ఎఆర్ఒ దేవళ్ళ వెంకటదాసు సూచించారు. ఓటర్లను చైతన్యం చేసేందుకు రూపొందించిన ప్రత్యేక రథంతో శనివారంనాడు పట్టణ పరిధిలోని 6 వార్డులలో ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమన్నారు. మెరుగైన సమాజాన్ని నిర్మించుకునేందుకు ఓటర్లు చైతన్యం కావాల్సి ఉందన్నారు.

మేధావులు, విద్యా వంతులు ఓటు హక్కుపై ఇతరులను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కు వినియోగం ఎంత అవసరమో ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు.

కడియాల లక్ష్మి గొట్టిపాటిని కలిసిన దర్శి నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దర్శి నియోజకవర్గ టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా నియమితులైన డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు కోడలు డాక్టర్ కడియాల లక్ష్మీ గొట్టిపాటిని శనివారం నరస రావుపేటలోని కడియాల హాస్పిటల్ వద్ద దర్శి నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. దర్శిలో డాక్టర్ లక్ష్మీ గెలుపునకు నిస్వా ర్థంగా పని చేస్తామని చెప్పారు. దర్శి , ముండ్ల మూరి మండలం పోలవరం తదితర గ్రామాల నుండి వచ్చిన టిడిపి అభిమానులు,నాయకులు కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలిపారు.

మాచర్లలో మండుతున్న ఎండలు

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల, పరిసర ప్రాంతాలలో గత 3 రోజులుగా ఎండ ప్రచండంగా కాస్తుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 10 గంటలకే ఎండ తీవ్రత తన ప్రతాపాన్ని చూపుతుంది. ప్రజలు సేద తీరేందుకు శీతల పానీయాలవైపుకు పరుగులు పెడుతున్నారు. ప్రభుత్వ అధికారులు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకోని చలి వేంద్రాలను, వేసవి శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పరిసర గ్రామాల నుండి ప్రజలు సరుకులు కోనుగోలు చేసేందుకు వ్యాపార కూడలి అయిన మాచర్ల పట్టణానికి వందల సంఖ్యలో ప్రతి రోజు వస్తుంటారు. వారికి ఎండ వేడికి తలదాచుకునేందుకు ప్రధాన రహదారిలో కాని, రహదారి వెంట గాని, మార్కెట్ కూడళ్ళలో గాని ఎటువంటి ఆశ్రయం లేకపోవటంతో ఎండకు అల్లాడిపోతున్నారు. అధికారులు ప్రధాన కూడళ్ళలో వేసవి శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. శనివారం 39.60 సెంటిగ్రేడ్‌కు ఎండ నమోదైంది.

వడ్డీలేని రాయితీ పన్నులు చెల్లించండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణ ప్రజలు ఈ నెల 31వ తేదీ లోపు వడ్డీ లేకుం డానే ఇంటి, ఖాళీ స్థలం పన్నులు ఇతర పన్నులను చెల్లించి మున్సి పాలిటికి సహకరించాలని కమిషనర్ సిహెచ్ గోవిందరవు శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. పన్నులను వడ్డీ లేకుండ ప్రజలు పురపాలక సం ఘం కార్యాలయం కౌంటర్‌లో ఆదివారం కూడా చెల్లించే సౌకర్యాన్ని కల్పించామని, కౌంటర్ తెరిచి ఉంటుందని తెలిపారు. ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్నులకు ప్రభుత్వ ఆదేశాల మేర వడ్డీ రాయితీని కల్పిస్తున్నామని, తాగునీటి పన్నుకు వడ్డీ ఉంటుందన్నారు.

ప్రజలకు సాయంతోనే సంతృప్తి

ప్రజాశక్తి-వినుకొండ

సాటి ప్రజలకు సాయం చేయడంలో ఉన్న సంతృప్తి వేరెక్కడా రాదని ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు అన్నారు. తెలుగు రాష్ట్రాల పర్యటనలో భాగంగా పల్నాడు జిల్లా వినుకొండకు వచ్చిన ఆయన వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ వద్ద శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక పెద్దలు, ప్రముఖుల సమక్షంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. చలివేంద్రం ద్వారా బస్టాండ్‌కు వచ్చేవారితో పాటు స్థానిక ప్రజల దాహం తీరుతుందన్నారు. ప్రజా హితం కోసం ఇలాంటి మంచిపనులు చేసే ఎవరినైనా సమాజంలో ప్రోత్స హించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు కూడా మంచి పనులు చేసేవారిని రాబోయే ఎన్ని కల్లో ఆదరించి ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసిన పట్టణ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ జీవీ రమణారావు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేం దుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు ప్రయాణికులు, పట్టణ ప్రజలు ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సీనియర్ న్యాయ వాది ఎన్.రామకోటేశ్వరరావు మాట్లాడుతూ 25 సంవత్సరాల నుంచి శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ పేదలకు ఆసరాగా నిలుస్తున్నారని అన్నారు.

వినుకొండలో శివశక్తి ఫౌండేషన్ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తానా అధ్యక్షుడు నిరంజన్

సామాన్యుడు బతకాలంటే ఇండియా వేదికను గెలిపించండి

వైసిపి, బిజెపి కూటమి టిడిపి, జనసేనలను ఓడించండి

సిపిఎం, సిఐటియు విస్తృత సమావేశంలో నాయకుల పిలుపు

మాట్లాడుతున్న వి కృష్ణయ్య

ప్రజాశక్తి మంగళగిరి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి విధానాలను బలపరిచే వైసిపి, టిడిపి జనసేన పార్టీలను ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కష్ణయ్య పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గ సోషల్ మీడియా వర్క్ షాపు శనివారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో బి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. కష్ణయ్య తన ప్రసంగానికి కొనసాగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానం వలన నిత్యవసర ధరలు పెరిగిపోతున్నాయని అన్నారు. గ్యాస్ పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలుపరచలేదని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపితో జతకట్టిన టిడిపి జనసేన పార్టీలను, లోపాయికారిగా ఒప్పందం చేసుకున్న వైసిపి పార్టీలను ఓడించాలని అన్నారు. మంగళగిరి నియోజక వర్గం లో ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థిని గెలిపించు కోవాలని కోరారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో 22,000 మంది పేద కుటుంబాలు వివిధ రకాల భూముల్లో ఇళ్లు వేసుకుని నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వలేదని అన్నారు. ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళగిరి ప్రాంతంలో కమ్యూనిస్టులు అనేక పోరాటాలు చేసి ఇళ్లు వేయించడం జరిగిందని అన్నారు. అనేక ఉద్యమాల ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించిన వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. వర్క్ షాప్ లో సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు కారుసాల శ్రీనివాసరావు, జిల్లా బాధ్యులు ఆంజనేయరాజు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ, ఎం రవి, ఎస్ ఎస్ చంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి : అన్ని రంగాల్లో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారం కావాలంటే రానున్న సారత్రిక అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించు కోవాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ అన్నారు. శనివారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో ఆటో యూనియన్ల విస్తృత సమావేశం ఆటో యూనియన్ నాయకులు టి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. శివాజీ తన ప్రసంగాన్న కొనసాగిస్తూ మోటార్ వాహనాల ట్రాన్స్పోర్ట్ రంగంలో అనేక చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెడితే ఆంధ్రప్రదేశ్ల ఉన్న అధికార వైసిపి, ప్రతిపక్ష టీడీపీ పార్టీలు బలపరిచాయని విమర్శిం చారు. వామపక్ష పార్టీల ఎంపీలు మాత్రం తీవ్రంగా వ్యతిరేకించడం వలన కొంతవరకు వెనుకకు తగ్గారని విమర్శించారు. రాష్ట్రంలో పెనాల్టీ ల పేరుతో ఆటో రంగంలో పనిచేస్తున్న కార్మికులపై వేల రూపాయలు వేస్తున్నారని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కార్మిక వర్గ ప్రయోజనాల కోసం పనిచేసే అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ రైతాంగాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను 13 నెలల పాటు ఢిల్లీలో ఆందోళన చేసి రైతులు మోడీని వెనక్కి తగ్గించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కార్మిక వర్గం సంఘటితంగా ఉండి పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాల రాసే విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విధానాలు ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పరిపాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి, ఎన్డీఏ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ ఆటో రంగ కార్మికుల సమస్యల పరిష్కా రంలో రెండు పార్టీలు ముందుకు రావడంలేదని అన్నారు. కార్మిక హక్కుల కోసం, సమస్యలు పరిష్కారం కోసం పనిచేసే కార్మిక వర్గ ప్రజా ప్రతినిధులను రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మంగళగిరిలో ఆటోరంగ కార్మికులను అనేక రకాలుగా అధికార వైసిపి ఎమ్మెల్యే ఇబ్బందులు గురి చేశారని విమర్శించారు. నేడు పేదల పక్షమని చెప్పుకునే వైసిపి వారు కార్మిక సమస్యల గురించి ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్య, సిఐటియు నాయకులు వై కమలాకర్, ఆటో యూనియన్ నాయకులు సుదర్శన్, నవీన్, ప్రసాద్, తాల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్ శివాజి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి దళిత సంఘం నాయకులు

దళిత ఆత్మగౌరవ మాసంగా ఏప్రిల్

ప్రజాశక్తి మంగళగిరి

బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే జయంతులు ఏప్రిల్‌నెలలో ఉన్నందున ఆ నెలను దళిత ఆత్మగౌరవ మాసంగా ప్రకటించాలని వైసిపి నాయకులు ఈపూరి ఆదాం, వైసిపి గుంటూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కట్టె పోగు ఉదయ భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో వారు మాడ్లాడారు. స్వాతంత్ర సమర యోధులు భారతదేశ ఉప ప్రధాని, దళిత ,బడుగు, అణగారిన ప్రజల కోసం పోరాటం చేసిన జాతీయ నాయకులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న బిరుదును ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉప ప్రధానితో పాటు వ్యవసాయ, ఆరోగ్య, రక్షణ శాఖల మంత్రిగా పనిచేసే భారతదేశంలో ఒక ముద్ర వేసుకొని జాతీయ నాయకులుగా పేరు తెచ్చుకున్న బాబుజగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వకుండా ప్రజల కోసం తక్కువగా పనిచేసే తక్కువ గుర్తింపు పొందిన ఎందరికో భారతరత్న ఇవ్వడం జరిగింది అన్నారు. మీడియా సమావేశంలో వైసీపీ నాయకులు శావల థామస్, ముదిగొండ ప్రకాష్ విక్టరీ ఇమ్మానుయేలు, డి శ్రీకాంత్, బి కిషోర్, వి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజూ గుండె జబ్బుల పరీక్షలు

న్యూ రాలజి ఓపి సేవల పొడిగింపు : సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి లో గుండె జబ్బులు, న్యూ రాలజి ఓపి సేవలు వచ్చే సోమవారం నుంచి ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు రోగులకు అందుబాటులో ఉంచుతున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. శనివారం గుండె జబ్బుల ఓపి ఏర్పాటు చేయనున్న క్షయ వ్యాధి విభాగాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి గుండె సంబంధిత సమస్యతో బాధపడే రోగుల సంఖ్య రోజురోజుకు పెరుతుగుతుండటంతో వారి కోసం ప్రతి రోజూ గుండె జబ్బులు, న్యూరాలజి ఓపిలను ఏర్పాటు చేస్తు న్నామని చెప్పారు. పదో నెంబర్‌లో ఉన్న గుండె జబ్బుల ఓపిని అక్కడ నుంచి క్షయ వ్యాధి విభాగంలోని విశాలమైన గదిలోకి మారుస్తున్నామని ఆయన చెప్పారు. ఈ ఓపిలో రోగులకు పరీక్షలు చేసేందుకు వైద్యులకు ప్రత్యేకంగా రెండు గదులు, రోగులు వేచి ఉండేందుకు సువిశాలమైన హాలును , ఈ సి జి , ఏకో లకు వేర్వేరుగా గదులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

ఓపి లోనే థ్రెడ్ మిల్ పరీక్షలు..

ఈ ఓపి లోనే థ్రెడ్ మిల్ పరీక్షలు చేసేందుకు ప్రత్యేక రూమ్, రక్త పరీక్షల కోసం రూమ్ లను కేటాయిస్తు న్నామన్నారు. గతం లో ఎన్నడూ లేనివిధంగా థ్రెడ్ మిల్ పరీక్షలు ఓపి లోనే ఏర్పాటు చేసి దాంతో పటు అవసరమైన మందులు, ఆక్సిజన్, కంప్యూటర్లు, ప్రింటర్, డిఫిబ్రిలేటర్ మిషన్ కూడా ఏర్పాటు చేస్తున్నామని అయన తెలిపారు. గుండె కు సంబంధించిన సమస్యలు ఉంటె వెంటనే ఓపి విభాగం లో కి వస్తే వైద్యుల పర్యవేక్షణ లో రక్త పరీక్షలు , మందులను కూడా రోగులకు అక్కడే ఇచ్చేవిధంగా చేస్తున్నామని అయన చెప్పారు.

ఓపి లోనే గుండె స్కానింగ్ పరీక్షలు (ఏకో)

గతంలో గుండె కు సంబంధించిన ఏకో పరీక్షలు గుండె జబ్బుల వార్డు వద్ద రోగులు అనేక అవస్థలు పడుతున్నట్లు గమనించానని ఆయన అన్నారు. వార్డు వద్ద కు రోగులు రోజుకు 250 నుంచి మూడు వందల మంది వస్తుండటం వారికి అక్కడ వేచి ఉండేందుకు సరైన సౌకర్యం లేకపోవడాన్ని గమనించి నూతన ఓపి లో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఏకో పరీక్షలు జరిగే విధంగా చేస్తున్నామని ఆయన చెప్పారు. ఆసుపత్రి లోని అన్ని విభాగాలు ఏకో సౌకర్యం గుండె జబ్బుల ఓపి కి పంపించాలసిందిగా అయన సూచించారు.

బిఆర్‌స్టేడియం అభివృద్ధికి కృషి : పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు బిఆర్ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానని టిడిపిగుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. క్రికెట్ స్టేడియంతో పాటు వాకర్స్, ఇతర క్రీడలకు సంబంధించిన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. శనివారం ఉదయం బి.ఆర్.రెడ్డి స్టేడియం, లాలాపేట ప్రాంతాలలో పెమ్మసాని పర్యటిం చారు. ముందుగా స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో పరిశీలించిన ఆయన క్రీడాకారులకు కావలసిన కనీస సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేడియం లోకి వెళ్లిన పిదప కాసేపు పలువురు వాకర్స్‌తో కలిసి మాట్లాడుకుంటూ మార్నింగ్ వాక్ చేశారు. స్టేడియంలో శిథిలావస్థకు చేరిన గ్యాలరీ పరిస్థితులపై వివరాలు సేకరించారు. అలాగే లాలాపేట ప్రాంతంలోని పూలు, పండ్లు విక్రయించుకునే పలువురు చిరు వ్యాపారులను కలుసుకొని మాట్లాడారు. నిత్య జీవన ప్రయాణంలో భాగంగా చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రభుత్వం నుంచి ఎదురవుతున్న వెతలపై ఆయన బుధవారం పలు ప్రశ్నలు వేస్తూ ప్రజల నుంచి విలువైన సమాచారాన్ని సేకరించారు. టిడిపి తూర్పు నియోజకవర్గం అభివృద్ధి నశీర్ అహ్మద్ తదితరులు నియోజకవర్గం సమస్యలను వివరించారు.

బాస్కెట్ బాల్ కోర్ట్, జిమ్ అలాగే ప్రధాన గ్రౌండ్‌ను గుంటూరు తూర్పు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మొహమ్మద్ నజీర్ అహ్మద్‌తో కలిసి పరిశీలించారు.

నాగులపాడులో నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్

నాగులపాడు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వారు గుంటూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ముత్తవరపు సుధారాణి ప్రారంభించి ప్రసంగించారు. శంకర కంటి ఆసుపత్రి డాక్టర్ సుకత, వైద్య బృందం 309 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. వారిలో 150 మందికి శుక్లాల ఆపరేషన్ చేసేందుకు నిర్ణయించినట్లు క్యాంపు ఇన్చార్జి సైదులు బాబు తెలిపారు. ఈనెల 31 ఏప్రిల్ 1 . 2 తేదీలలో ప్రత్యేక వాహనాల్లో మూడు విడతలగా తీసుకెళ్లి కంటి ఆపరేషను చేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గొల్లపూడి సాంబశివరావు, దాసరి సత్యనారాయణ, పారిశ్రామిక వేత్త దాసరి శేషగిరిరావు, నర్రా బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం ప్రారంభిస్తున్న జడ్జి సుధారాణి

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వృద్ధులతో మాట్లాడుతున్న జిజిహెచ్ సూపరింటెండెంట్ తదితరులు

అనురాగ్ ఓల్డేజ్ హోంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

సారా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.రేవంత్ కమలాకర్, గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక పట్టాభిపురంలోని అనురాగ్ హోమ్‌లో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. వృద్ధులకు, కార్మికులకు, స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జిజిహెచ్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, పలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిఆర్ఎం యం.రామకృష్ణ, యం.ఆషాలత, డిఎంహెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్, డాక్టర్ షేక్.యం.డి.అబుబకర్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే వైసిపి వాహనం ధ్వంసం

లోకేష్ ఆదేశాలతోనే ఘటన : ఆర్కే విమర్శ

ప్రజాశక్తి మంగళగిరి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటనపై శనివారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి స్పందించారు. మంగళగిరిలో మీడియాతో మాట్లాడుతు నారా లోకేష్‌కు జరిగిన ఘటనకు సంబంధం లేకపోతే బీసీలకు మరియు మురుగుడు లావణ్యకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. మంగళగిరిలో బీసీలను భయభ్రాంతులకు గురిచేయాలన్న నారా లోకేష్ ఎత్తుగడలు పనిచేయవు అని అన్నారు. బీసీలంతా ఇప్పటికే ఒక తాటిపైకి చేరి బిసి మహిళ అయిన మురుగుడు లావణ్యను గెలిపించేందుకు సిద్ధమయ్యారన్నారు. శుక్రవారం రాత్రి నగరపాలక సంస్థ పరిధి బ్రహ్మానందపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార వాహనాన్ని ధ్వంసం చేసి వాహన చోదకుడు మీద దాడి చేసిన ఘటనపై ఎమ్మెల్యే ఆర్కే మండిపడ్డారు. మంగళగిరి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న నారా లోకేష్ ఓటమి భయంతోనే ఇటువంటి హింసాత్మక ఘటనలను ప్రోత్సహిస్తున్నాడని విమర్శించారు. ఇప్పటివరకు ప్రశాంతంగా ఉన్న మంగళగిరిలో హింసలు చెలరేగే విధంగా నారా లోకేష్ కుటీల యత్నాలు చేస్తున్నాడని అన్నారు.

వైసిపి బిసి ఉపాధ్యక్షునిగా పూజల రామయ్య

ప్రజాశక్తి - రెంటచింతల

పల్నాడు జిల్లా వైసిపి బీసీ ఉపాధ్యక్షునిగా మాజీ మండల వైసీపీ కన్వెనర్ పూజల రామయ్యను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేశారు ఈ మేరకు నియామకా పత్రాలను మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేతులు మీదుగా శనివారం అందుకున్నారు. ఈ సందర్భంగా రామయ్యను అభినందించారు.రామయ్య ఎనిమిదేళ్లపాటు పాటు వైసిపి మండల కన్వీనర్ గా వ్యవ హరించారు. ఆయన భార్య రెంటచింతల సర్పంచిగా పని చేశారు.

ప్రజా మేనిఫెస్టో కరపత్రం విడుదల

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో పరిష్కృతంగా ఉన్న సమ స్యల పరిష్కారానికి ప్రజా మేనిఫెస్టో ని అమలు చేయాలని ప్రజా కమిటీ కన్వీనర్ మాదాసు భాను ప్రసాద్ కోరారు. శనివారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయము వద్ద గల ఆయన కార్యాల యంలో పది అంశాలతో కూడిన మేనిఫెస్టో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ కీలకమైన పది అంశాలపై పో టీ చేసే అభ్యర్థులు వారి అబి ప్రాయాలను తెలియ జేయాలని కోరారు. వాటిలో ముఖ్యంగా పట్ట ణంలో తాగునీటి సర ఫరాకు కోట్లు వెచ్చిస్తున్న ప్పటికీ రోజు విడిచి రోజు మున్సిపల్ నీరు వదులు తున్నారని, ఇంకా అనేక ప్రాంతాలకు ట్యాం కర్లతో నీటి సరఫరా ఇంకా ఏన్నా ళ్లు చేస్తారని ప్రశ్నిం చారు. పట్టణంలోని ఏరియా హాస్పిటల్ లో వెంటిలే టర్ అంబులెన్స్, బ్లడ్ బ్యాంక్ కొరత ఉన్నాయని, పట్టణంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని, పట్టణంలో పార్కిం గ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని, పట్టణంలో బస్సు షెల్టర్స్ కొరత ఉందని, అద్దె ఇళ్లల్లో నివసించే కుటుంబాలలో ఎవా ౖనా చనిపోతే వారి అంతిమ సంస్కార నిమిత్తమై వివిధ కారణాల రీత్యా కొందరు ఇంటయజమానులు అభ్యంతరం చెబుతు న్నారని, అటువంటి వారి కోసం శ్మశాన వాటిక సమీ పంలో రెండు గదులు ఏర్పాటు చేయాలనే మొదలైన అంశాల గురించి ప్రస్తావించారు. కార్య క్రమంలో కమిటీ సభ్యులు ఎం.వెంకటరా వు, ఎస్.హరి ప్రసాద్, టి,కృష్ణ ప్రసాద్,జి.వెంకటేశ్వర రెడ్డి, టి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

వినుకొండకు తాగునీటి సమస్యను పరిష్కరించాం

ప్రజాశక్తి-వినుకొండ

వినుకొండ పట్టణంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పరిష్కరించారని ఆయన తనయుడు బోలా గిరిబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని 9వ వార్డులో ప్రచారం నిర వ్హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినుకొండను అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని చెప్పారు.

పట్టణ ప్రజలు,యువత ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వచ్చే సాధారణ ఎన్నికల్లో యువత, పట్టణ ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివ శంకర్ విజ్ఞప్తి చేశారు. యువఓటర్లు, పట్టణ ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించే నిమిత్తం ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శనివారం స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ , స్వీప్ నోడల్ అధికారి నాగిని, ఐసిడిఎస్ పిడి ఉమారాణి పాల్గొన్నారు.

మహిళా శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో రంగవల్లి ద్వారా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లా డుతూ పట్టణ ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారి శాతం తక్కువగా ఉంటోందని, యువత కూడా ఓటు వేసేందుకు ఆసక్తి చూపడం లేదని అన్నారు.

మన దేశంలో యువత అధికంగా వున్నారని, ముఖ్యంగా కొత్తగా ఓటరుగా నమోదైన యువత ఓటు విలువ తెలుసుకొని, దానిని వినియోగించుకోవడం ద్వారా దేశ ప్రజా స్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావా లన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజా స్వామ్య దేశమైన భారత్‌లో సార్వత్రిక ఎన్నికలు ఒక పెద్ద పండుగ వంటి దన్నారు.అందరి భాగస్వామ్యంతోనే ప్రజా స్వామ్యం పరిపుష్టమవుతుందన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన సిబ్బందితో ప్రమాణం చేయించారు.

కలెక్టరేట్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్, సిబ్బంది

'దళితులను కించ పరిస్తే సహించం'

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

పెత్తందారుల బుద్ధిని చూపిస్తూ టిడిపి అధినేత చంద్రబాబు ఎస్సీలను కించపరిచే విధంగా మాట్లాడటాన్ని నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం సత్తెనపల్లిలోని ప్రధాన రహదారి పై రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు పెండెం బాబురావు, చిలకా జయపాల్ లు మాట్లాడుతూ దళిత కులానికి చెందిన లారీ డ్రైవర్ వీరాంజనేయులకు ముఖ్యమంత్రి జగన్ టిక్కెట్ ఇవ్వడంపై చంద్రబాబు దళిత కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం బాబు పెత్తందారి తనానికి నిద ర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా దళితులపై ఇలాంటి వ్యాఖ్యాలుచేసి

రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీ సంఘాల నాయకులు

దళితుల ఆగ్రహానికి గురైన సంఘటనను వారుఈ సందర్భంగా గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎస్సి సెల్ నాయకులతో పాటు వైసిపి అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్తిపాటి పుల్లారావు

రాష్ట్ర యువత భవితను నిర్దేశించే ఎన్నికలు: టిడిపి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రస్తుతం జరగబోతున్న ఎన్నికలే రా ష్ట్ర యువత భవితను నిర్దేశించబోతున్నాయని, ప్రజలంతా ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో శనివారం నాడు జరిగిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పుల్లారావుతో పాటు నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రత్తిపాటి మాట్లాడుతు సరైన పాలకులు లేకపోతే యువత చదువుకున్న చదువులు నిరర్థకంగా మారతాయని అన్నారు. జగన్ వాలంటీర్ల ఉద్యోగాలు ఇచ్చారని చంద్రబాబు ఉంటే ఐటీ ఉద్యోగాలు వచ్చేవన్నారు. చిలకలూరిపేటను అన్నివిధాలుగా అభివద్ధి చేసిన తన లాంటివ్యక్తితో పాటు ఉన్నతమైన విద్యా సంస్థను నిర్వహిస్తోన్న లావు శ్రీకృష్ణదేవరాయలును బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అభివృద్ధి, పరిపాలన, భవిష్యత్తును కోరుకునే ప్రైవేట్ ఉపాధ్యాయులుఆలోచించి ఓటేయాలన్నారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయలు విద్యార్థులకు 3 నెలలకొసారి పరీక్షలు వస్తే తమకు ఐదేళ్లకు ఒకసారి పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్షలో ప్రభుత్వం, ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరు ఆధారంగా మార్కులుంటా యని స్పష్టం చేశారు. యరపతినేని శ్రీనివాసరావు ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుతో పాటు పిల్లల భవిష్యత్తుకు సంబంధించిని పునరుద్ఘాటించారు. జగన్ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయిందని.. విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని ధ్వజమెత్తారు. తల్లి, పల్నాడు జిల్లాలో ఏడుకు ఏడు అసెంబ్లీ స్థానాలతో పాటు నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడిగా లావు శ్రీకృష్ణదేవరాయలును 2 లక్షల మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

రాజేష్‌నాయుడుకి నాయకుల అభినందన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన మల్లెల రాజేష్ నాయుడిని పట్టణంలోని పలువురు టిడిపి నాయకులు అభినందించారు. టిడిపి నేతలు నారా లోకేష్, ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో శుక్రవారం నాడు టిడిపిలో రాజేష్ నాయుడు చేరిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చిలకలూరిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో షేక్ జానీ బాషా, షేక్ అబ్దుల్లా, కె.ప్రవీణ్, మునిసిపల్ వైస్ చైర్మన్ కె.శ్రీనివాసరావు, పదవ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, నాగూర్ పాల్గొన్నారు.

శ్మశానం ఆక్రమించి సుబాబుల్

- శ్మశానం ఆక్రమణలు తొలగించండి
- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-వినుకొండ

వినుకొండ మండలం జలలపాలెం గ్రామంలో శ్మశాన వాటికను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని, వాటిక భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జాలలపాలెం వద్ద ఆక్రమణకు

జాలలపాలెం వద్ద ఆక్రమణకు గురైన శ్మశాన భూమిని పరిశీలిస్తున్న ప్రజాసంఘాల నాయకలుల

గురైన శ్మశాన భూమిని శనివారం వారి సందర్శించి గ్రామస్తులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శ్మశాన వాటిక భూమిని ఆక్రమించుకుని కొందరు సుబాబుల్ పంట వేశారని, శ్మశాన భూమిలో బావులు తీశారని తెలిపినట్లు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో శ్మశాన వాటిక ఆక్రమణ పై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం విడ్డూరం అన్నారు. ఆ భూమిని ఆక్రమించి సుబాబుల్ సాగు చేస్తుంటే అధికారులకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఈ శ్మశాన భూమి ఆక్రమణ పై ఉన్నతాధికారులు దర్యాప్తు చేపట్టి ఆక్రమణదారులపై,సహకరించిన అధి కారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సందర్శించిన వారిలో పిడిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు వై వెంకటేశ్వరరావు, భారత బచావో జిల్లా అధ్యక్షులు వి. కోట నాయక్, షేక్ మస్తాన్ వలి, మాజీ ఉపసర్పంచ్ స్వరవీ వెంకటేశ్వర్లు ఉన్నారు.

20వ వార్డులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-మాచర్ల

జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీల కూటమి అధికారం లోకి రాగనే ప్రజల సమస్యలన్ని పరిష్కారం ఆవుతాయని కూటమి రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ళ మధుబాబు అన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని స్థానిక 20వ వార్డులో చేపట్టారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ళ మధుబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ ఉంటుం దన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, వై కేశవరెడ్డి, విద్యాధరణి మురళి, షేక్ మదార్‌సాహెబ్, మాచర్ల వాసు, శివ, మంజుల ఆంజి, వీరు, వేణు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మీడియా సర్టిఫికెట్ కమిటీతో కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమానికి సంబంధించిన కంటెంట్లను మీడియా సర్టిఫికేషన్ మోనిటరింగ్ కమిటీ నుండి ప్రీ

మాట్లాడుతున్న కలెక్టర్

సర్టిఫికేషన్ కొరకు నిర్ణీత దరఖాస్తులు సమర్పించి అనుమతులు తప్పక తీసుకోవాల్సి వుందని జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన మీడియా సర్టిఫికేషన్ మోనిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రచార కార్యక్రమ ప్రీసర్టిఫికేషన్ కొరకు పెట్టుకున్న దర ఖాస్తులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భ ంగా హాజరైన దరఖాస్తుదారుల సమక్షంలో ప్రచార కార్యక్ర మాల అనుమతి కోసం వారు పెట్టుకున్న దరఖా స్తులను వారి సమక్షంలో పరిశీలించి ఎన్నికల నియ మావళి పరిధిలో వున్న వాటిని ఆమోదించడం జరిగింది. రాజ కీయ పార్టీల ప్రచారానికి సంబంధించి ప్రీ సర్టిఫికేషన్ జారీ చేసేందుకు ఎలక్షన్ కమిషన్ వారు జారీ చేసిన నిబంధనలకు లోబడి వుండాలని తెలిపారు. ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సి వుందని జిల్లా ఎన్నికల అధికారి ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో యంసియంసి సభ్యులు ఆర్డిఓ పి.శ్రీఖర్, నోడల్ అధికారి గాలిదేముడు, ది హిందూ స్పెషల్ కరెస్పాండెంట్ యం.సాంబశివరావు, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ రమేష్‌చంద్ర, ఉప సంచాలకులు సమాచార పౌర సంబంధాల శాఖ అబ్దుల్ రఫీక్ పాల్గొన్నారు.

మంగళగిరి నగర వీధుల్లో 'రన్ ఫర్ జీసస్'

ప్రజాశక్తి మంగళగిరి:మంగళగిరి నియోజక వర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్వర్యంలో శనివారం ఈస్టర్ పండుగ నేపథ్యం లో , ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ, నగరం లోని క్రైస్తవ సంఘాలు రన్ ఫర్ జీసస్ పేరిట భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు కొదమల జోసెఫ్, పలగాని తిమోతి, రెవ.కె.కె.రవికుమార్, బేతు వివేక్,కె.రూఫస్,ఎ.వి.యస్.మణి, ఆర్.వై.దాసు, బాప్టిస్ట్ సంఘకాపరులు ఐ.జోసఫ్, పి.అరుణ్ కుమార్, కాపరులు రెవ.జి.వరప్రసాద్, దాసి.పాల్, నామా నవీన్,స్టాలీన్, కె.చిన్న భూషణం, ఘంటా మత్యుంజయుడు, కె.కరుణానిధి, తదితరులు పాల్గొన్నారు

పెరిగిన నరసింహస్వామి ఆదాయం

ప్రజాశక్తి మంగళగిరి : శ్రీ మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం దిగువ సన్నిధిలో హుండీల లెక్కింపు కార్యక్రమం దేవాదాయ శాఖ ప్రథమ శ్రేణి అధికారి బి శివారెడ్డి పర్యవేక్షణలో జరిగింది. మొత్తంగా 50 లక్షల 97 వేల 560 రూపాయలు ఆదాయం వచ్చింది. గత సంవత్సరం కంటే తొమ్మిది లక్షల 49 వేల రూపాయలు పెరిగిందని ఆలయ ఈవో ఏ రామకోటి రెడ్డి తెలిపారు.

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే డీలర్ షిప్ రద్దు

ప్రజాశక్తి - తుళ్లూరు

ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ నియమ నిబంధనలకు విరుద్ధంగా రేషన్ డీలర్ లు పనిచేస్తే వారిని తక్షణమే విధుల నుండి తొలగిస్తామని తహసిల్దార్ సుధీర్ హెచ్చరించారు.శనివారం మండల రెవెన్యూ కార్యాలయంలో చౌక ధరల దుకాణదారుల డీలర్లు,ఎండియు ఆపరేటర్లకు ఎన్నికల నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో ప్రధానంగా సాధారణ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సంబంధిత చౌక ధరల దుకాణము, ఎం డి యు నామినీలు పాల్గొన్నట్లయితే తక్షణమే వాళ్ళ డీలర్ షిప్ ను రద్దు చేస్తామని, ప్రభుత్వ విధులను తొలగిస్తామని హెచ్చరించారు. అధికారులు అప్రమత్తత తో పనిచేయాలని తాసిల్దార్ సూచించారు. కార్యక్రమంలో ఎండిఓ సూర్యనారాయణ, సివిల్ సప్లై రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇంటూరి అనిల్ కుమార్ రెవిన్యూ సిబ్బంది, మండల రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతు అనిల్ కుమార్

సామాజిక న్యాయం వైసిపితోనే సాధ్యం : మంత్రి రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అన్నితరగతులకు ప్రాధాన్యత ఇచ్చి సామాజిక న్యాయం పాటించిన ఘనత వైసిపికి దక్కుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు చింతపల్లి వెంకట రమణారావు తన అనుచరులతో దాదాపు 50 బ్రాహ్మణ కుటుంబాలతో శనివారం సాయంత్రం వైసిపిలో చేరారు. స్థానిక చంద్రమౌళినగర్‌లోని వైసిపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ టిడిపి గత పదేళ్లలో బ్రాహ్మణులకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలోని బ్రాహ్మణులంతా వైసిపికి మద్దతుగా నిలుస్తున్నారని ఆమె తెలిపారు. కోన రఘుపతి, మల్లాది

విష్ణు వంటి వైసిపి తగిన గుర్తింపు, పదవులు ఇచ్చిందన్నారు. వివిధ పథకాల ద్వారా అన్ని సామాజిక తరగుతులకు సిఎం జగన్ తగిన ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. అర్చకులకు ప్రతి నెల రూ.5వేలు గౌరవ వేతనం ఇస్తున్నారని అన్నారు. అత్యంత పేదలకు కూడా వైసిపి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చిందన్నారు. బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతపల్లి వెంకట రమణా రావు మాట్లాడుతూ 2014, 2019, 2024లో ఒక్కసీటు కూడా బ్రాహ్మణులకు కేటాయించలేదని అన్నారు.

గుంటూరులో రన్‌ఫర్ జీసెస్

ఏసు ప్రభువు బోధనలు ఎప్పటికీ ఆచరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు పట్టణంలో శనివారం రన్‌ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మార్కెట్ సెంటర్‌లోని వెస్ట్ ప్యారిష్ చర్చి నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టరేట్, పట్టాభిపురం రోడ్డు నుంచి బందావన్ గార్డెన్స్, ఎన్టీఆర్ స్టేడయం, లక్ష్మీపురం రోడ్డు మీదుగా నార్త్ ప్యారిష్ చర్చి వరకు కొనసాగింది. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మంత్రి విడదల రజిని కూడా హాజరయ్యారు. అనంతరం నార్త్ ప్యారిష్ చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ నీతికోసం హింసను అనుభవించిన వారిదే దేవుని రాజ్యం అని క్రీస్తు బోధించారని తెలిపారు. శాంతి, సహనం, ఆదర్శవంతమైన జీవనం.. వీటన్నింటిని ప్రభువు ప్రజలకు నేర్పారని పేర్కొన్నారు.

చిరుధాన్యాలతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-గుంటూరు

చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, వాటితో రుచికరమైన వంటకాలు చేసుకోవచ్చని చిరు ధాన్యాల నిపుణులు మిల్లెట్ రాంబాబు అన్నారు. చిరు ధాన్యాలతో వంటకాల తయారీ విధానంపై కొర్నెపాడులో రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడురోజుల శిక్షణా కార్యక్రమం శనివారం ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా మిల్లెట్ రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక జీవనంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల అనారోగ్య సమస్యలకు ఆహార అలవాట్లు కూడా ప్రధాన

మాట్లాడుతున్న రాంబాబు, వెంకటేశ్వరరావు

కారణమని పేర్కొన్నారు. వరి, గోదుమ అలవాటు లేకముందు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకునే వారని తెలిపారు. వరి, గోధుమ వచ్చాక రుచిగా ఉండవనే భావనతో చిరుధాన్యాలను పక్కకునెట్టారన్నారు. కానీ శ్రద్ధతో తయారు చేసుకుంటే చిరుధాన్యాలతో వండిన వంటలు కూడా రుచికరంగా ఉంటాయన్నారు.రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై. వేంకటేశ్వరరావు మాట్లాడుతూ జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, వరిగలు, ఆరికలు, సామలు, ఊదలు మరియు అండుకొర్రలు లాంటి అన్నీ చిరుధాన్యాల కిందే వస్తాయని, కాని మిగతా వాటితో పోల్చుకుంటే సిరిధాన్యాలైన కొర్రలు, ఆరికలు, సామలు, ఊదలు, అండుకొర్రలలో రోగాలను నయం చేయగల శక్తి ఉందన్నారు. కావున సిరిధాన్యాలను మన ఆహారంలో చేర్చుకుంటే ఆరోగ్యంగా జీవనాన్ని కొనసాగించొచ్చన్నారు. అనంతరం శిక్షణలో చిరుధాన్యాలతో రకరకాల ఆహార పదార్థాలు తయారు చేశారు.

ప్రశాంతంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - తెనాలి : మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. కౌన్సిల్ హాల్లో శనివారం చైర్పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేవలం నాలుగు అంశాలతో కూడిన అజెండాపై చర్చ జరిగింది. 27వ వార్డు కౌన్సిలర్ బోయపాటి అరుణ మాట్లాడుతూ గత సమావేశం లోనూ తన వార్డులో శానిటేషన్ అధ్వానంగా ఉందని కౌన్సిల్ దృష్టికి తెచ్చామని, తిరిగి కౌన్సిల్ సమావేశం వచ్చేంతవరకు కూడా వార్డులో కాలువలు సరి చేయడం, చెత్తను

సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ అరుణ

తొలగించడంపై నిర్లక్ష్యాన్ని విడలేదని కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. కేవలం తాను టిడిపి కౌన్సిలర్ కావడంతోనే వార్డు శానిటేషన్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిం చారు. ఈలోగా వైసిపి కౌన్సిలర్లు జోక్యం చేసుకొని ఆమెను మాట్లాడనివ్వకుండా చేశారు. దీనిపై చైర్పర్సన్ స్పందిస్తూ వార్డుల వారీగా పర్యటిస్తూ ప్రతి వార్డులోనూ శానిటేషన్ పరిశీలిస్తున్నామని, అయితే ఈ లోగా ఎన్నికల కోడ్ రావ డంతో ఆ కార్యక్రమం నిలిచిపోయిందన్నారు. అయితే మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ ఉందని చెప్పారు. దీనిపై కమిషనర్ బి శేషన్న మాట్లాడుతూ ప్రతి వార్డులో ప్రతిరోజు శానిటేషన్ పర్యవేక్షిస్తున్నామని, ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి బహుకరించిన వస్తువులు

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వితరణ

ప్రజాశక్తి-మంగళగిరి: మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రికి కెన్ ఫిన్ హెూమ్స్ లిమిటెడ్ కంపెనీ 6:30 లక్షలు విలువైన వస్తువులను శనివారం బహుకరించారు. త్రీ పారమౌంట్ ఆపరేటర్ మిషన్, రెండు ఈసీజీ మిషన్లు, 5 కె.వి సోలార్ పవర్ ఇన్వర్టర్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యాధికారిణి పి గీతా పద్మజ, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బి రవికుమార్, శ్రీనివాసరావు, ఎం నాగేశ్వరావు, జీవి రమణ, మోహన్, బి సతీష్ కుమార్, ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్, కోశాధికారి వంశీకృష్ణ, బి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కిలారు రోశయ్య

ప్రజలకోసం జగనన్న సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కొల్లిపర

ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చూడాలంటే వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాలని వైఎస్ఆర్సిపి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారు వెంకట రోశయ్య అన్నారు. శనివారం కొల్లిపరలోని జివిఆర్ కళ్యాణమండపం మండల పార్టీ అధ్యక్షులు అవుతూ పోతిరెడ్డి అధ్యక్షతన జరిగిన నాయకులు కార్యకర్తలు ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా తనను, తెనాలి శాసనసభ్యునిగా అన్నా బత్తుల శివకుమార్‌ను గెలిపించాలని కోరారు. తెనాలి శాసనసభ్యులు శివకుమార్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న జగనన్నకు అండగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలోవైసిపి రాష్ట్ర కార్యదర్శి చిన్న వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి శివరామకృష్ణారెడ్డి జొన్నల శివారెడ్డి భీమవరపు. సంజీవరెడ్డి నేర్ల కుటుంబరెడ్డి పిల్లి గంగాధర్ ఆ పార్టీ ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓట్లు చీలకుండా పొత్తు

తెనాలి అభ్యర్థి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలో జనసేన, టిడిపి, బిజెపి తెనాలి శాసనసభ అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తెలుగుదేశం పార్టీ నాయకులతో శనివారం సమావేశ మయ్యారు. ఉమ్మడి కార్యాచరణ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రకటించిన మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథ కాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు నాయకులను సమాయ త్తపరిచారు. ప్రతిపక్షాలు ఓట్లు చీలకుండా ఉండేందుకు పొత్తు అనివార్యమని నాదెండ్ల పేర్కొన్నారు. ఉమ్మడి ఎన్డీయే కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఊసరపు రాజ్యలక్ష్మి, ఉపసర్పంచ్ కనగాల నాగభూషణం, టిడిపి జిల్లా మహిళ అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, అన్నాబత్తుని శ్రావణ్ కుమార్, న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

1 నుండి పాలీసెట్‌కు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణమండలి ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాలీసెట్-2024 ప్రవేశ పరీక్షకు సంబంధించి గుంటూరు నల్లపాడులోని యంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా కోఆర్డినేటర్ టి.శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి 25వ తేదీ వరకూ ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు అందరూ ఉచిత శిక్షణకు హాజరు కావచ్చన్నారు. దూర ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో వసతి గృహంలో వసతి కల్పించబడుతుందన్నారు. పూర్తి వివరాల కోసం 9912342014, 9866185669, 9440101321, 9440536498, 6300817459 నంబర్లను సంప్రదించాలన్నారు.

నేటి అర్ధరాత్రి వరకూ జిఎంసి క్యాష్ కౌంటర్లు

ప్రజాశక్తి-గుంటూరు

పన్ను బకాయి ఏకమొత్తంగా చెల్లించిన వారికి కల్పించిన వడ్డీ రాయితీ గడువు ఆదివారంతో ముగియనుందని, పన్ను చెల్లింపుదారులకు వీలుగా రాత్రి 11 గంటల వరకు క్యాష్ కౌంటర్లు పని చేసేలా చర్యలు తీసుకున్నామని, బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలాఖరులోపు తమ ఆస్తి, ఖాళీ స్థల పన్నులు పూర్తిగా చెల్లించి, వడ్డీ రాయితిని పొందాలని తెలిపారు. 1వ తేదీ నుండి పన్నుపై వడ్డీ యధావిధిగా జమ అవుతుందన్నారు. బకాయిదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని తెలిపారు. పన్ను చెల్లింపుదారులకు వీలుగా జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్డులోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్డులోని 148 వార్డు సచివాలయాల్లోని క్యాష్ కౌంటర్లు ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తాయన్నారు. కావున జిఎంసికి చెల్లించాల్సిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్‌లు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఓటు హక్కుపై చైతన్యపరచటం అభినందనీయం

- జిఎంసి అడిషనల్ కమిషనర్ రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

సమాజంలో వివిధ హోదాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ అనంతరం ప్రజాస్వామ్యం గొప్పదనాన్ని గుర్తించి, ఓటు హక్కుపై బాధ్యత గల పౌరులుగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమని జిఎంసి అడిషనల్ కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. జిఎంసి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర స్థాయి స్వచ్ఛంద సంస్థ 'లెట్స్ ఓట్' ప్రతినిధులు నగర అడిషనల్ కమిషనర్ రాజ్యలక్ష్మిని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ గుంటూరు చాప్టర్ కన్వీనర్ టి.బాలాజీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్కఓటు- మనదేశ భవిష్యత్తు అని ఎన్నికలు సమస్య సమీపిస్తున్న తరుణంలో విద్యాధికులు ఎక్కువ శాతం ఓటు వేసేలా చూడటం, ఓటును అమ్ముకోవద్దని, సమర్ధులైన నాయకుల్ని ఎన్నుకోవాలని, ప్రలోభాలకు గురికావొద్దని, ప్రతి ఒక్కరికీ చైతన్యం కల్పించటానికి వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు, అపార్ట్మెంట్లు, స్టేడియంలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అడిషనల్ కమిషనర్‌ను కలిసిన వారిలో సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె.మాలకొండయ్య, ఎల్ఐసి ప్రతినిధి కె.సీతా రమేష్, బ్యాంక్ ప్రతినిధి ఆకురాతి అమర్నాథ్, విఎ సోమయాజులు, పివి సత్యనారాయణ, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కెఎస్ లక్ష్మణరావు సత్కార కార్యక్రమంలో పాల్గొన్న ఏఎన్‌యు వీసీ, కన్న మాస్టారు తదితరులు

కన్నా మాస్టర్ విద్యా సేవలు నిరుపమానం

ప్రజాశక్తి-గుంటూరు

గత ఐదు దశాబ్దాలకుపైగా ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాన్ని కాలదన్ని సమాజాన్ని తనదైన దష్టితో చూస్తూ లక్షలాది మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన కన్నా విద్యాసంస్థల అధినేత కన్నా మాస్టారు విద్యా సేవలు జాతీయస్థాయి పురస్కారానికి అర్హతగా ఉంటాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డాక్టర్ పట్టేటి రాజశేఖర్ పేర్కొన్నారు.శనివారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో కన్నా విద్యా సంస్థల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ కుటుంబాని కంటే విద్యార్థులను పాఠశాలను అమితంగా ప్రేమించే కన్నా మాస్టర్ విద్యార్థుల అభిమానిగా రెండు తరాలను తీర్చిదిద్దారని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిరకాలంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండల సభ్యులుగా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు అమెరికాలో నాట్స్ సంస్థ పురస్కారం అందుకున్న సందర్భంగా 'యాన్ ఐకాన్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీస్' అవార్డుతో వైస్‌ఛాన్సలర్ రాజశేఖర్, కన్నా మాస్టర్, పలువురు విద్యాసంస్థల అధినేతల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీదేవి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఊపందుకుంటున్న ఎన్నికల ప్రచారం

ఉమ్మడి జిల్లాలో మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయనున్న టిడిపి,వైసిపి అభ్యర్థుల ఎంపిక పూర్తయింది. ఏదైనా అనుకోని మార్పులు జరిగే తప్ప ఇప్పటి వరకు ప్రకటించిన అభ్యర్థులే ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. రెండుపార్టీల నుంచి ఎంపిక అయిన అభ్యర్థులంతా దాదాపుగా ప్రచారంలో నిమగ్నం అయ్యారు. నేరుగా ఆత్మీయ సమావేశాలు, ఇంటింటి ప్రచారంపై దృష్టిసారించారు. టిడిపి నుంచి గుంటూరు లోక్‌సభకు ఎన్.ఆర్.ఐ. పెమ్మసాని చంద్ర శేఖర్, నర్సరావుపేటలోక్‌సభకు సిట్టింగ్ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు, బాపట్లకు ఐపిఎస్ మాజీ అధికారి టి.కృష్ణప్రసాద్‌ను ఎంపిక చేశారు. శ్రీకృష్ణదేవరాయులు తప్ప మిగతా ఇద్దరూ రాజకీయాలకు కొత్త వారు. తొలిసారిగా రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నారు. తెలంగాణకు చెందిన కృష్ణ ప్రసాద్ వరంగల్ నుంచి బిజెపి టిక్కెట్ ఆశిస్తే ఆయనకు అనూహ్యంగా బాపట్ల లోక్‌సభకు పోటీ చేసే అవకాశం దక్కింది. గత ఎన్నికల్లో వైసిపి నుంచి భారీ మెజార్టీతో గెలిచిన శ్రీకృష్ణదేవరాయులు ఈసారి ఆపార్టీకి రాజీనామా చేసి టిడిపి తరుపున ఇదే స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. వైసిపి నుంచి గుంటూరు లోక్‌సభకు పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య, నర్సరావుపేట నుంచి నెల్లూరు ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్, బాపట్లకు సిట్టింగ్ ఎంపి నందిగం సురేష్ బరిలో నిలిచారు. అసెంబ్లీ పోటీ చేస్తున్న వారిలో తొలిసారిగా ఎంపిక అయిన వారిలో టిడిపి నుంచి గల్లా మాధవి (గుంటూరుపశ్చిమ), బి.రామాంజనేయులు (పత్తిపాడు), భాష్యం ప్రవీణ్ (పెదకూరపాడు), పెనుమత్స నరేంద్రవర్మ(బాపట్ల) ఉన్నారు. వైసిపి నుంచి కావటి మనోహర్ నాయుడు (చిలకలూరిపేట), వరికూటి అశోక్‌బాబు (వేమూరు), ఈవూరు గణేష్ (రేపల్లె), అంబటి మురళీ (పొన్నూరు), షేక్ నూరిఫాతిమా (గుంటూరు తూర్పు), మురుగుడు లావణ్య (మంగళగిరి), బాలసాని కిరణ్ (పత్తిపాడు) తదితరులుఉన్నారు. నియోజకవర్గాలు మారిన వారిలో సుచరిత(తాడికొండ), విడదల రజనీ (గుంటూరు పశ్చిమ), మంత్రి మేరుగనాగార్జున (సంతనూతలపాడు), కిలారి రోశయ్య (గుంటూరు లోక్‌సభ), పి.అనిల్‌కుమార్ నెల్లూరు నుంచినర్సరావుపేట లోక్‌సభకు, కన్నా లక్ష్మీనారాయణ (సత్తెనపల్లి) ఉన్నారు. ఎన్‌డిఏ కూటమికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కీలకంగా ఉన్న ఇండియా ఫోరం నుంచి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వచ్చే వారంలో జరుగుతుందని చెబుతున్నారు. వీరు కూడా రంగ ప్రవేశం చేస్తే ప్రచారం మరింత రసవత్తరంగా మారుతుందని చెబుతున్నారు. ఇప్పటి వరకు టిడిపి, వైసిపి నుంచి కొత్త,పాత అభ్యర్థులంతా ప్రచారపర్వంలో దూసుకుపోతున్నారు. సామాజికవర్గాలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. గత ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వని సామాజిక తరగతులను ఆట్టుకునేందుకు ఈ సారి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయాగ్రామాల్లో, పట్టణాల్లోని వార్డుల్లో ఎక్కువ మందిని ప్రభావితం చేయకల్గినవారిని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరో వైపు టిడిపికి మద్ధతుగా జనసేన, బిజెపి నాయకులు ఇంకా పూర్తిగా ఎన్‌డిఏ కూటిమి తరుపున ప్రచారంలో నిమగ్నం కాలేదు. తెనాలిలో నాదెండ్ల మనోహర్, పెమ్మసాని కలిసి ఇప్పటివరకు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈనెల 17 చిలకలూరి పేటలో ఎన్‌డిఏ కూటమి సభ తరువాత కూటమి తరుపున కూడా సీని యర్లు ఎవ్వరూ ప్రచారానికి రాలేదు. ఆదివారం చంద్రబాబు నాయుడు బాపట్లలో పర్యటించనున్నారు. వైసిపి నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయి నాయకులు ఎవ్వరూ జిల్లాకు వచ్చి ప్రచారంలో పాల్గొనలేదు. ఏప్రిల్ మొదటి వారంలో సిఎం జగన్ జిల్లాకు రానున్నారు. **(ఎ.వి.డి.శర్మ)**

ఈవిఎంల భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన అధికార్లు

ప్రజాశక్తి - గుంటూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఏడు శాసన సభ నియోజకవర్గాలకు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఓటింగ్ అనంతరం ఈవియంల భద్రత మరియు కౌంటింగ్ ఏర్పాట్లకై ఆచార్య నాగార్జున యూనివర్శిటి లోని పలు విభాగాల గదులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , జిల్లా ఎస్పీ తుషార్ దూడీ , రిటర్నింగ్ అధికారులైన సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, గుంటూరు నగర కమిషనర్ కీర్తి చేకూరి , తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ లతో కలసి శనివారం సాయంత్రం పరిశీలించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈవియం , ఇతర అనుబంధ యూనిట్స్ భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతతో పాటు, ఇతర రక్షణ చర్యలు తీసుకోవాలని, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మి, ఆర్డిఓ పి. శ్రీఖర్, ఏడి సర్వే నాగశేషు , పెదకాకాని తహశీల్దార్ రత్నం, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

వర్సిటీలో ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి జెసి

ఏసీ కాలేజీని పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈవిఎంల కమిషనింగ్, పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్‌లలో తగిన ఏర్పాట్లు తక్షణం చేపట్టాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఏసి కాలేజీలోని మీటింగ్‌హాల్స్, తరగతి గదులను ఈవిఎంల కమిషనింగ్, పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల కోసం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ అండ్ ఆర్ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో వినియోగించే ఈవిఎంలు, వివి ప్యాట్‌ల కమిషనింగ్, స్ట్రాంగ్‌రూమ్, పంపిణీ కేంద్రాలను స్థానిక ఏసి కాలేజిలో ఏర్పాటు చేయనున్నామని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కళాశాల ప్రతినిధులను ఎప్పటి వరకు కళాశాల జరుగుతుంది, ఎన్ని తరగతి గదులు, మీటింగ్ హాల్స్ ఉన్నాయి, మౌలిక వసతులు, పార్కింగ్ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈవిఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను ఆయా విభాగాల ఉన్నతాధికారులు, ఏఆర్ఓలు ప్రత్యక్ష పరిశీలన చేయాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. కళాశాల ప్రతినిధులతో సమన్వయం చేసుకొని, స్ట్రాంగ్ రూమ్‌లో ఈవిఎంల అరేంజ్మెంట్, కమిషనింగ్ కేంద్రంలో మార్కింగ్ చేసి బ్లూప్రింట్ సిద్ధం చేయాలని సిటీప్లానర్, సర్వేయర్‌ని ఆదేశించారు. ఈవిఎంల కమిషనింగ్, పంపిణీ కేంద్రంలో సిబ్బందికి విధులు కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ సిద్ధం చేయాలని మేనేజర్‌ని ఆదేశించారు. స్ట్రాంగ్‌రూమ్ నుండి కమిషనింగ్ కేంద్రానికి అసెంబ్లీ, పార్లమెంటు ఈవిఎంలను వేరుగా తెచ్చేలా బ్యారికేడింగ్ చేపట్టాలని, అవసరమైన విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఏఆర్ఓలు సునీల్, భీమరాజు, వెంకట లక్ష్మీ, సెక్టోరల్ అధికారి శ్రీధర్, ఈఈ సుందర్రామిరెడ్డి, సిటీప్లానర్ ప్రదీప్ కుమార్, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్, సర్వేయర్ లోకేష్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

లైసెన్స్డ్ తుపాకులు స్టేషన్లలో అప్పగించాలి

ప్రజాశక్తి-గుంటూరు

కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ దూడీతో కలసి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో లైసెన్స్ గన్స్ అప్పగించడంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నోటిషికేషన్ వెలువడిన వెంటనే యజమానులు తమ లైసెన్స్డ్ తుపాకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించాల్సి ఉంటుందన్నారు. తుపాకి లైసెన్స్ కలిగిన వారి జాబితా ఇప్పటికే పోలీస్ శాఖాధికారులు సిద్ధం చేయడం జరిగిందని, వారందరికి లైసెన్స్ గన్స్ ఉపయోగించడంపై సమాచారం పంపించడం జరిగిందన్నారు. సరెండర్ చేసిన తుపాకులు ఎన్నికలు ముగిసిన తరువాత సంబంధిత లెటర్ చూపించి తీసుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు. లైసెన్స్ తీసుకున్న వారు వీలైనంత త్వరగా తుపాకులను సరండర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సర్కి నిసికేస్, డిఆర్ఓ పెద్దిరోజా, ఎల్‌డిఎం మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.